# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- ఎన్ని కుట్రలు చేసినా సుధీర్‌రెడ్డి విజయాన్ని అడ్డుకోలేరు
- ఇంటింటికీ ప్రచారంలో నాయకులు



కారు గుర్తుకు ఓటెయ్యాలని వాకర్స్‌ను కోరుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 30 : సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేసిన సంక్షేమాభివృద్ధి, ఎల్బీనగర్‌లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శివగోని అంజలిగౌడ్ అభ్యర్థించారు. సోమవారం హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని భూలక్ష్మినగర్ కాలనీలో అంజలిగౌడ్, పలువురు మహిళలతో కలిసి ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజవకర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దాదాపు రూ.3,500 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తుచేశారు. ఎల్బీనగర్, బైరామల్‌గూడ చౌరస్తాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫ్లైఓవర్లు, అండర్‌పాస్ బ్రిడ్జిలు నిర్మించిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. వర్షాకాలంలో నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ట్రంక్‌లైన్లు నిర్మించారని వివరించారు. వృద్ధులు, సీనియర్ సిటిజన్ల వాకింగ్ కోసం ప్రత్యేకంగా పార్కులు, చిల్డ్రన్స్ ఆడుకునేందుకు వీలుగా చిల్డ్రన్స్ పార్కును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. దశలవారీగా అన్ని కాలనీల అభివృద్ధికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. మరోమారు కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట ప్రచారంలో బీఆర్‌ఎస్ నేతలు రేణుక, కీర్తి, కళా, స్వప్న ఉన్నారు.

**కాంగ్రెస్, బీజేపీల కుట్రలు తిప్పి కొట్టాలి...**

మన్సూరాబాద్, అక్టోబర్ 30: కాంగ్రెస్, బీజేపీ లు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజయాన్ని అడ్డుకోలేరని నాగోల్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం నాగోల్ డివిజన్ పరిధి సెవన్‌హిల్స్‌కాలనీలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా తూర్పాటి చిరంజీవి మాట్లాడుతూ వేలాది కోట్లతో ఎల్బీనగర్ రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికే ఓటు వేస్తామని ప్రజలు వాగ్దానం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు, నాయకులు సతీశ్‌యాదవ్, గవ్వ శ్యాంసుందర్‌రెడ్డి, రవి, ప్రమీల, సుర్వి రాజుగౌడ్, సాయి పాల్గొన్నారు.

**వనస్థలి పార్కును ఆధునీకరిస్తాం**

మన్సూరాబాద్, అక్టోబర్ 30: మహవీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కులో మార్కింగ్ వాక్ చేసే వాకర్స్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరుతూ సోమవారం ఆయన ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి నేషనల్ పార్కులో మార్నింగ్ వాక్ చేసే వాకర్స్‌ను కోరారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వాకర్స్ కోసం మహవీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు గతంలోనే నిధులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేకపోవడం వలన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయలేకపోయామని తెలిపారు. అటవీశాఖ అధికారుల అనుమతి తీసుకుని ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయిస్తానన్నారు. మహవీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కును మరింతగా ఆధునీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, వాకర్స్ సభ్యులు విజేందర్‌రెడ్డి, గుత్తా లక్ష్మణ్ రెడ్డి, శ్రావణ్, సునీల్, సుధీర్, ఉమేశ్, జగదీశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు అంజలి



సెవన్‌హిల్స్‌కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవి, రాంబాబు, తదితరులు

# భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలి



సుధీర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న చాపల శ్రీనివాస్ యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

వనస్థలిపురం, అక్టోబర్ 30 : అత్యధిక మెజార్టీ లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. ఆదివారం రాత్రి హస్తినాపురం ఈస్ట్ కాలనీలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చాపల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎల్బీనగర్ అప్పుడు ఎలాఉంది, ఇప్పుడు ఎలా ఉంది అనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్నామన్నారు. కొత్త నాయకులు, కొత్త వాగ్దానాలకు మోసపోవద్దన్నారు. ప్రజలంతా అభివృద్ధిపై చర్చించుకుని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం హస్తినాపురం ఈస్ట్ కాలనీల ప్రజలకు సుధీర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు. హస్తినాపురం ఈస్ట్ ఫేజ్1,23, క్రిస్టియన్ కాలనీ, నాగార్జున కాలనీ, వెంకటరమణ కాలనీల నుంచి పాల్గొన్నారు. ఈ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రవికుమార్, వెంకటేశ్‌గౌడ్, మధుగౌడ్, సిద్ధార్థ్ గౌడ్, అజయ్ యాదవ్, గడల రాజు నాయి, విష్ణుమూర్తి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలి



ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 30 ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ చైతన్యపురి డివిజన్ గణేశ్‌పురి కాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డితో పాటుగా బీఆర్‌ఎస్ నాయకులు సొంటి చంద్రశేఖర్‌రెడ్డి, పవన్, నరేశ్, వీరన్న యాదవ్, మహిళా నేతలు పావని, సంగీత, అనిత పాల్గొన్నారు.

## చైతన్యపురి చెక్‌పోస్టు పరిశీలన



చెక్‌పోస్టును పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనరేట్ అదనపు కమిషనర్ తరుణ్‌చుగ్

ఎల్బీనగర్, అక్టోబర్ 30 :అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చైతన్యపురి చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును రాచకొండ పోలీస్ కమిషనరేట్ అదనపు కమిషనర్ తరుణ్‌చుగ్ సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. పోలీస్ ఔట్ పోస్టు వద్ద బారికేడ్ల ఏర్పాటుపై, అదే విధంగా చెకింగ్‌లపై పోలీసులకు సూచనలు ఇచ్చారు. పోలీస్ బందోబస్తు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి సీఐ నాగార్జునతో పాటుగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి కుంటలో పడి బాలుడు మృతి

మన్సూరాబాద్, అక్టోబర్ 30: స్నేహితులతో కలిసి చేపలు పట్టడానికి వెళ్లిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందాడు. ఈ సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్, గోరక్‌పూర్‌కు చెందిన నిషద్ సురేశ్, గేయంతి దంపతులు జీవనోపాధి నిమిత్తం 15 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి ఎల్బీనగర్, నాగోల్, జైపురికాలనీలో నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు సన్నీ, మనీశ్ అలియాస్ గుండు ఉన్నారు. మనీశ్ నాగోల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు సెలవు ఉండటంతో ఆదివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో మనీశ్ ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి అయినప్పటికీ తిరిగి రాలేదు. మనీశ్ తండ్రి నిషద్ సురేశ్ నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. మనీశ్ మరో ఇద్దరు బాలురతో కలిసి ఫతుల్లాగూడ డంపింగ్ యార్డు దారిలోకి వెళ్లినట్లు గమనించారు. సదరు ఇద్దరు బాలురు మనీశ్ స్నేహితులు రమేశ్, వర్షిత్‌గా గుర్తించారు. ఇద్దరు బాలురను విచారించగా ఫతుల్లాగూడలోని నీటి కుంటలో చేపలు పట్టేందుకు వెళ్లగా మనీశ్ ప్రమాదవశాత్తు నీటి కుంటలో మునిగిపోయినట్లు తెలిపారు. భయందోళనకు గురై మనీశ్ నీటి కుంటలో మునిగిన విషయాన్ని ఎవరికి చెప్పలేదని తెలిపారు. బాలురు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నీటికుంటలో వెతకగా మనీశ్ మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య

రంగారెడ్డి జిల్లా కోర్టులు,అక్టోబర్ 30(నమస్తే తెలంగాణ): మెదక్ పార్లమెంట్ సభ్యులు, దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేయడం హేయమైన చర్యగా బీఆర్‌ఎస్ లీగల్‌సెల్ నాయకులు కొంతం గోవర్ధన్‌రెడ్డి, ఒద్యారపు రవికుమార్ అభివర్ణించారు. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలతో భౌతికదాడులకు పాల్పడడం పిరికిపందల చర్య అని, ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని వారు పేర్కొన్నారు. బిఆర్‌యస్ పార్టీకి ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.